www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 27 సెప్టెంబర్ 2023
5
చిత్తూరు

వెదురుకుప్పంలో
నేడు జగనన్నకు చెబుదాం: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజాసమస్యల పరిష్కారానికి మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈనెల 27న వెదురుకుప్పం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేకాధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని తెలిపారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

సమస్యలపై స్పదించకుంటే సమ్మెకు వెళ్తాం: ధర్నాలో సిఐటియు , ఏఐటియుసి నాయకుల హెచ్చరిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: న్యాయమైన సమస్యలపై అంగన్‌వాడీలు, ఆయాలు, మినీవర్కర్లు రాష్ట్రంలో లక్ష మందికి పైగా జరుపుతున్న పోరాటంపై పోలీసు జులుం ప్రదర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిఐటియు - ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కె.సురేంద్రన్, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు నాగరాజు, ఎపి.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు, అంగన్వాడీ యూనియన్ నాయకులు సుజని, ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్‌పై పోలీసులను ఉపయోగించి జరిపిన నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఊరేగింపుల నిరసన తెలియజేసే ప్రాథమిక హక్కును కూడా రాష్ట్ర ప్రభుత్వం భంగం కలిగించింది. తీవ్రమైన పోలీసు నిర్బంధాన్ని మహిళలపై ప్రయోగించడం రాష్ట్ర ప్రభుత్వ రాక్షస చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీ కార్మికులకు తెలంగాణా కంటే అదనంగా జీతాలు పెంచుతానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి తన వాగ్దానాన్ని ధిక్కరించారు. ఫేస్ యాప్‌లు, అనేక రూపాల్లో పనిభారం పెంచి అంగన్‌వాడీలపై పనిఒత్తిడి పెంచారని, కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా నిర్బంధాన్ని కొనసాగిస్తే రాష్ట్రంలో యావత్తు కార్మికవర్గం ఐక్యమై నిరవధిక పోరాటాలకు దిగాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కార్మిక సంఘాలు ఐక్యంగా విజయవాడలో ధర్నాచౌక్ వద్ద సెప్టెంబర్ 25న ధర్నా నిర్వహించడానికి పోలీసుల అనుమతి కోరారని, ముందుగా అనుమతి కోరినా పోలీసులు ధర్నాకు అనుమతి నిరాకరించి సెక్షన్ 30, సెక్షన్ 144ను ప్రయోగించారని తెలిపారు. శాంతియుతంగా జరిగే ఉద్యమాలపై కూడా నిర్బంధాలు విచ్చల విడిగా చేయడం చట్టవ్యతిరేకం. సోమవారం పోలీసులు విజయవాడ ధర్నాను భగ్నం చేయడానికి నాలుగు రోజుల నుంచి జిల్లాలో నోటీసులను జారీ చేయడం, నాయకులను ఇళ్ల వద్దకు వెళ్లి బెదిరించడం, జిల్లాల నుంచి వచ్చే వారిని అడ్డుకోవడం సాగించారని అన్నారు. రెండురోజుల నుండి చిత్తూరు జిల్లాల్లో బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్స్‌లో కాపలా పెట్టి దొరికిన వారిని దొరికినట్లు అరెస్టులు చేశారన్నారు. అనేక చోట్ల మగ పోలీసులే ఆడవాళ్లను లాగి పోలీసు వ్యానుల్లో విసిరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి వెళ్ళే నాలుగు బస్సులను పలమనేరు వద్ద సీజ్ చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేసే దిశగా ఆలోచించకపోతే అక్టోబర్ నుంచి సమ్మెకు సిద్ధమవుతున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో బాలసుబ్రహ్మణ్యం, ఆముదం, శాంతి, కన్యాకుమారి, ఏఐటీయూసీ నాయకులు రమాదేవి, దాసరి చంద్ర కార్మికులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఫుట్‌పాత్ వ్యాపారులకు గేటు ఉచితం: ఎంపి

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం పట్టణ పరిధిలో రోడ్డు పక్కన ఫుట్‌పాత్ వ్యాపారాలు పురపాలక సంఘానికి గేటు రూపంలో చెల్లించే పన్ను మినహాయింపు కల్పిస్తున్నట్టు చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్ప తెలిపారు. మంగళవారం కుప్పం పట్టణంలోని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఎంపి పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గతంలో అన్నమయ్య జిల్లా ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కుప్పంలో పర్యటించిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వివరించడం జరిగిందన్నారు. అందులో ఫుట్‌పాత్ వ్యాపారులు తాము గేటు రూపంలో పురపాలక సంఘానికి చెల్లించే రుసుం విషయమై తమకు సాయం చేయాల్సిందిగా కోరినట్టు తెలిపారు. ఈ విషయమై స్పందించిన అన్నమయ్య జిల్లా ఎంపీ ప్రతి నెల ఫుట్‌పాత్ వ్యాపారులు పురపాలక సంఘానికి చెల్లించాల్సిన రుసుంను తన సొంత నిధుల నుండి చెల్లించడానికి అంగీకరించినట్టు తెలిపారు. ఈఅవకాశాన్ని ఫుట్‌పాత్ వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుకోసం పట్టణ పరిధిలోని ఫుట్‌పాత్ వ్యాపారులు పురపాలక సంఘం కార్యాలయంలో కానీ, చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కార్యాలయంలో కానీ తమ వ్యాపారాన్ని నమోదు చేసుకుని ఐడీ కార్డు పొందాలని సూచించారు. అలాగే కుప్పం పురపాలక సంఘం అభివద్ధిలో భాగంగా పట్టణ పరిధిలో పురపాలక సంఘం కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.50 లక్షలు, మూడవ సచివాలయ భవన నిర్మాణానికి రూ.25లక్షలు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రహరీ నిర్మాణానికి మరో రూ.15లక్షలు నిధులను ఎంపీ నిధుల నుండి విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుప్పం పురపాలక సంఘం అధ్యక్షులు డాక్టర్ సుధీర్, వైసిపి నాయకులు మోహన్ రామ్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రెడ్డప్ప

కుప్పం అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయగలరా..?
ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సవాల్..

కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మంగళవారం చిత్తూరు జిల్లా ఎంపీ పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించి ఫుట్‌పాత్ వ్యాపారులు పురపాలక సంఘానికి చెల్లించాల్సిన గేటును తమ నాయకుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చెల్లిస్తారని ప్రకటించడం ప్రజల ఓట్లు కొల్లగొట్టడానికే అన్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఈ ప్రకటన చేశారని, వారికి చిత్తశుద్ధి ఉంటే వారు అధికారం చేపట్టినప్పటి నుండి పురపాలక సంఘం గేటు ఎత్తివేసి ఉండవచ్చని అన్నారు. గొప్పులు చెప్పుకుంటున్న వైసిపి నాయకులు కుప్పం అభివృద్ధిపై శ్వేతప్రతం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, ఎన్నికలలో కచ్చితంగా అధికార పార్టీకి బుద్ధి చెప్పి తీరుతారని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు సోమశేఖర్, జాకిర్ టిడిపి నాయకులు సత్యేంద్ర శేఖర్,బాబు, చంద్రశేఖర్, కన్నన్, అహ్మద్, జెకె సంతోష్ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: హోంగార్డ్స్ యూనిట్‌లో ఈఏడాది జూన్ 2వ తేదీన విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా మరణించిన బిఆర్. కిరణ్ కుమార్ సతీమణి కె.నందినికి జిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి మంగళవారం హోంగార్డ్ వన్ డే శాలరీ కాంట్రిబ్యూషన్ ఫండ్ నుంచి రూ.4 లక్షల చెక్కును అందించారు. మతుని కుటుంబానికి భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ నీలకంటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15వ రోజుకు చేరిన డెయిరీ కార్మికుల దీక్షలు

కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు కొనసాగిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ విజయ సహకార డెయిరీ కార్మికులు చేస్తున్న రిలేదీక్షలు మంగళవారనికి 15వ రోజుకు చేరుకుంది. అమూల్ డెయిరీఎదుట సహకార విజయ డెయిరీ కార్మికుల దీక్షలు పోలీసులు భగ్నం చేయడంతో కార్మికులు జిల్లా కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలను కొనసాగిస్తున్నారు. తమకు కార్మిక చట్టాల ప్రకారం పాత వేతనబకాయిలు చెల్లించేంత వరకు ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని కార్మిక సంఘం నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సిన వేతన బకాయిలు చెల్లించాలని కోరారు.

బాలల హక్కులను పరిరక్షించాలి
సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బాలల హక్కులకు ఎవ్వరైనా భంగం కలిగించిన, వారిని పనిలో పెట్టుకున్నాను కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిఆర్‌డిఏ పీడీ తులసి, డీఈఓ విజేయేంద్ర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి డాక్టర్ రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ కమిషనర్ రామకష్ణ రెడ్డి, సిఐ. విశ్వనాథ్‌రెడ్డి, దిశ మహిళ పోలీస్టేషన్ ఎస్‌ఐ.నాగసౌజన్యలతో కలసి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ, జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత రంగకార్మికుల సంక్షేమ పథకాలు, బాలకార్మికుల నిషేధచట్టం, సంబంధిత వర్గాల యాజమానులు, కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలల హక్కులకు ఎవ్వరైనా భంగం కలిగించినా వారిని పనిలో పెట్టుకున్నాన కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సహాయ కార్మిక కమీషనర్ కె. ఓంకార్ రావు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలు నగదు పైన కార్మికశాఖ ప్రత్యేకదష్టి పెట్టిందాని తెలిపారు. పిల్లలచేత పనులు చేయించనట్లతే అటువంటి యాజమానులపై బాలకార్మిక నిషేధ చట్టం క్రింద కేసులు నమోదు చేసి రూ.20 వేలు అపరాధ రుసుము వసూలు చేసి బాల కార్మికుల పేరుమీదే వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయించడమే కాకుండా సంబంధిత యజమానులపై కోర్టులో కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో చిత్తూరు సహాయ కార్మిక అధికారి జగదీశ్ బాబు, సహాయ కార్మికశాఖ అధికారులు, ఎన్జీఓ ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్

మరింత మెరుగ్గా పారిశుధ్ధ్య పనులు : కమిషనర్

కమర్షియల్ దుకాణాల్లో చెత్త డబ్బాలు వినియోగించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని, ప్రధానంగా కమర్షియల్ దుకాణదారులు రోడ్లపై వ్యర్థాలను పడేయకుండా చెత్త డబ్బాలు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ మంగళవారం ఉదయం 37, 26వ వార్డు పరిధిలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాత బస్టాండ్‌లో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని, నిషేధిత ప్లాస్టిక్ వినియోగించకుండా అవగాహన కల్పించడంతో పాటు, క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ఎంహెచ్వోను ఆదేశించారు. వ్యాపారస్తులు, దుకాణదారులు వ్యర్థాలను డబ్బాల్లో వేసి నగరపాలక సంస్థ వాహనాలకు ఇచ్చేలా అవగాహన పెంచాలన్నారు. రెడ్ స్పాట్లను గ్రీన్ స్పాట్లగా మార్చాలని ఆదేశించారు. యూరినల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ 26వ వార్డుపరిధిలో పర్యటించారు. మురుగునీటి కాలువల్లో క్రమం తప్పకుండా పూడిక తొలగించాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు అక్కడ నుండి తీసివేయాలన్నారు. కొబ్బరి బొండాలను ఎక్కడపడితే అక్కడ పడేయడం ద్వారా దోమలకు ఆవాసంగా మారి విష జ్వరాలు ప్రబలుతాయని ఈ విషయంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు నివాసాల వద్ద నిల్వ నీరు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు తనిఖీ చేస్తున్న కమిషనర్ అరుణ

అందంగా డివైడర్ల నిర్వహణ...

డివైడర్లపై మొక్కల పెంపకాన్ని పక్కాగా చేపట్టాలని నగర కమిషనర్ అరుణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ పుత్తూరు రోడ్డులోని డివైడర్లపై మొక్కల పెంపకాన్ని తనిఖీ చేశారు. ఖాళీగా ఉన్న ప్రదేశాల్లోనూ మొక్కలు నాటాలని, ట్రిమ్మర్ల సాయంతో ఎప్పటికప్పుడు మొక్కలను అందంగా కత్తిరించాలన్నారు. పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించడం, క్రమం తప్పకుండా నీరు పట్టాలన్నారు. కార్యక్రమంలో డీఈ వెంకట ప్రసాద్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వేగవంతంగా ఇంజనీరింగ్ పనులు

ఇంజనీరింగ్ పనులపై సమీక్షిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్ : నగరంలో ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో ఇంజనీరింగ్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా కేటాయించిన నిధులకు సంబంధించిన పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. టెండర్లు పూర్తయిన పనులను త్వరగా ప్రారంభించేలా సంబంధిత గుత్తిదారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్‌క్యాంప్ నిధులతో చేపడుతున్న పనులు త్వరగా పూర్తి చేయించాలన్నారు. పనుల ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. మనబడి నాడు-నేడు పెండింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనుల పైనా సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ పనులు జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, ఎఈలు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా పోలీసు విచారణ

అసత్యాలు , వదంతులు వ్యాప్తి చేస్తే కఠినచర్యలు : ఎఎస్‌పి శ్రీలక్ష్మి హెచ్చరిక

విలేకరుల సమావేశంలో మృతురాలి వెంట్రుకల ఫోటోను చూపుతున్న ఎఎస్‌పి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పెనుమూరు మండలంలో 16ఏండ్ల బాలిక అనుమానస్పద మృతిపై సమగ్రంగా విచారణ జరుపుతున్నామని విచారణ పూర్తి అయిన తరువాత నిజానిజాలు వెల్లిడి చేయడం జరుగుతుందని, పోలీసులు నిష్పక్షపాతంగా హత్యకేసును విచారిస్తున్నట్లు ఎఎస్‌పి శ్రీలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఎస్పీ మాట్లాడారు. ఈ కేసు విషయంలో సోషియల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడంతో పాటు మైనర్ పేరును ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. అసత్యాలు, వందతులు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెనుమూరు బాలిక హత్యపై ఈనెల 18వ తేదీ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయడం జరిగిందని, సెక్షన్ 133, 174 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 18వ తేదీ పెనుమూరు మండలం, కావూరివారిపల్లి పంచాయతీ, తానా వేణుగోపాలపురం గ్రామానికి చెందిన మునిక్రిష్ణయ్య తన 16 సంవత్సరాల కూతురు పెనుమూరు టౌన్‌లో గల ఒక ప్రైవేటు జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నదని, అప్పటికి మూడురోజులుగా ఆమెకు జ్వరంగా ఉండడంతో కాలేజీకి పోకుండా ఇంటివద్దనే ఉందని, 17వ తేదీ సాయంత్రం 6గంటల నుండి కనపడకుండా పోయినదని, చుట్టుపక్కల అంతా విచారించినా ఆమె ఆచూకీ తెలియలేదని దీంతో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి వెనువెంటనే దర్యాప్తు ప్రారంభించడమైందని, ప్రాథమికంగా అమ్మాయి తల్లిదండ్రుల ఫోన్‌నంబరు ఆధారంగా అమ్మాయికి దర్యాప్తు మొదలుపెట్టి ఎవరితోనైనా వెళ్లి ఉండవచ్చునేమో అనే కోణంలో దర్యాప్తు చేస్తూ వున్న సమయంలోనే 20వ తేదీ రాత్రి సుమారు ఉదయం 9 గంటల సమయంలో వినాయక విగ్రహాల నిమజ్జనంకు వెళ్ళిన ఊరి జనాలకు గ్రామ సమీపంలో గల ఎగువచెరువు గ్రామానికి చెందిన భూపాల్ రెడ్డి వ్యవసాయబావిలో ఒక మహిళ మతదేహం తేలుతూ కనిపించిందని తెలిపారు. స్థానికులు పోలీసులుకు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని బయటకు తీయగా సదరు అమ్మాయి శవం తమ కూతురిగా తల్లిదండ్రులు గుర్తించినట్లు తెలిపారు. తమ కూతురి మరణంకు సంబంధించి నలుగురు యువకులపై అనుమానంగా వున్నదని, వారే తమ కూతురిపై ఏదైనా అఘాయిత్యం చేసి చంపి బావిలో పడేసి ఉంటారని ఇచ్చిన ఫిర్యాదు ఇచ్చారు. సదరు కేసును 21వ తేదీ మిస్సింగ్ కేసు నుండి అనుమానాస్పద మృతిపై సెక్షన్ 174 నమోదు చేసి మృతదేహంను శవపరీక్ష నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి వారి వద్దకు పంపడమైందని తెలిపారు. పోస్టుమార్టంలో అమ్మాయి శవంపై పైకి కనపడే ఎలాంటి గాయాలు లేవని ప్రాథమికంగా తెలిసిందని, అలాగే అమ్మాయి ఏదైనా అఘాయిత్యానికి గురైందాకోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మాయి నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయినదా లేక ఎక్కడి నుండి అయినా తెచ్చి ఆమెను మరణానంతరం బావిలో పడేశారా అని తెలుసుకోవడం అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామన్నారు. సాంపిల్స్ రిపోర్టులు వచ్చేలోపు ఈ కేసులో అనుమానితులుగా వున్న నలుగురు వ్యక్తులను విచారించడం జరుగుతున్నదని తెలిపారు. వారి కాల్ డీటెయిల్స్, టెక్నికల్ అనాలసిస్ ఆధారంగా వారికి ఈ కేసులో వున్న సంబంధం గురించి టెక్నికల్‌గా నిర్ధారించుకుని సదరు విచారణలో తెలియవచ్చే విషయాలకు, ఫోరెన్సిక్ రిపోర్టు ఫలితాలను క్రోడీకరించుకొని వాటి ఆధారంగా సమగ్రంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు చేస్తామన్నారు. ఈకేసులో అసలైన నిందితులు ఎవరైనా వుంటే ఖచ్చితంగా శిక్షపడే విధంగా చర్యలు తీసుకుంటామని, నిందితులు ఎవరైనా వుంటే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు.

బాలిక హత్య కేసు పురోగతి

ఈ కేసులో మతురాలికి గుండు చేయించి హత్యచేసి బావిలో పడేశారని ఆరోపణ మేరకు మరియు పోస్టుమార్టం రిపోర్టులో మెడికల్ ఆఫీసరు గారు అమ్మాయి శవము మూడు రోజుల పాటు నీళ్ళలో వుండి పూర్తిగా వెంట్రుకలు ఊడిపోయే అవకాశముందని అమ్మాయి వెంట్రుకల గురించి నేరస్థలముగా వుండు పాడుబడిన బావిలో వున్న నీటిని పోలీసు యంత్రాంగం వారు సుమారు 5 గంటల పాటు శ్రమించి మోటార్ల సహాయంతో తోడి పరిశీలించగా మృతురాలి వెంట్రుకలు కుదుళ్ళతో సహా బయటపడినది. సదరు వెంట్రుకలను కూడా పరీక్షల నిమిత్తం తిరుపతి ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు. అమ్మాయికి గుండు గీయించి పడేశారని వచ్చిన అపోహలు నీరదారంగా పోలీస్‌శాఖ భావిస్తున్నట్లు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి
- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

పెనుమూరు మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన బాలిక హత్యపై సమగ్ర విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పోలీసులు ఇలాంటి సంఘటనలపై చొరవ ప్రదర్శించి ఉంటే బాలిక ప్రాణాలతో ఉండేదని పోలీసులు నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా ఖండించారు. పెనుమూరు మండలంలో ఎవరు వచ్చినా పోలీస్ అధికారులు ఇలాంటి నిర్లక్ష్య ధోరణకు వ్యవహవరిస్తున్న పరిస్థితి ఆనవాయితీగా మారుతున్నది. గతంలో ఇక్కడున్న ఎస్ఐ కూడా అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయిన పరిస్థితి చూశామన్నారు. మరి ఇప్పుడు పరిస్థితి ఇలానే కొనసాగుతున్నది. బాధితులు 17వ తేదీనే పోలీసులకు సమాచారం ఇచ్చిన అమ్మాయి విషయం నిర్లక్ష్యం చేయడం వలన ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ ఘటన జరిగిన తర్వాత అయినా సీరియస్‌గా స్పందించకుండా కేసును తప్పుదారి పట్టించే విధంగా బాధితులను భయపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారుల వెంటనే జోక్యం చేసుకొని బాలికను హత్య చేసిన వారిని వెంటనే శిక్షించి భాదితులు కుటుంబానికి రక్షణ కల్పించాలని, వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

బాలిక కుటుంబానికి న్యాయం జరగాలి
బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ బాధితుల పక్షాన నిలవాలని.. పక్షపాత ధోరణితో వ్యవహరించి కొందరి కోసమే పనిచేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ హెచ్చరించారు. చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురం గ్రామంలో దారుణంగా అత్యాచారం, హత్యకు గురైన భవ్యశ్రీ కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. మతురాలి తల్లిదండ్రులను ఓదార్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఘటన పూర్వాపరాలు తెలుసుకుని, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కేసులో పోలీసుల తీరు అనుమానాస్పదంగా ఉందని కుటుంబసభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. కేసుని దారి మళ్లించి, నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్టు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో రామచంద్ర యాదవ్ తీవ్రంగా స్పందించారు.. చిత్తూరు జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయని, జిల్లా పోలీసువ్యవస్థ గాడి తప్పిందని, ఈ వ్యవస్థ ఏఒక్కరి కోసమో కాకుండా పేదల ప్రజల కోసం, బాధితుల కోసం పనిచేయాలని హితవు పలికారు.. కేసుని దారి మళ్లిస్తే ఊరుకోమని హెచ్చరించారు. స్పెషల్ టీం ద్వారా పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలిని, పూర్తిగా నిజాలు వెలికితీసి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోలీసు వ్యవస్థ మొత్తం తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి
www.prajasakti.com

29న మంత్రి మండల పర్యటన

ప్రజాశక్తి- సోమల: పుంగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 29వ తేదీ శుక్రవారం సోమల మండలంలో పర్యటించి పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, పలు భవనాల ప్రారంభోత్సవాలు ఆర్వో ప్లాంట్ల ప్రారంభోత్సవాలు చేపట్టనున్నట్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర రాయల్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర వైసిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టవలసిన కార్యక్రమాలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోమల, కందూరు, పెద్ద ఉప్పరపల్లిలో షాది మహల్ నిర్మాణాల కోసం శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. మంత్రి పర్యటన నేపథ్యంలో మండలంలోని అందరూ ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ ఈశ్వరయ్య కోరారు. కార్యక్రమంలో ఎంపిటీసీ సర్వేశ్వరమ్మ,, సర్పంచ్ వెంకటరమణ, నాయకులు మోహన్, నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు మెరుగైన విద్యను బోధించండి

జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి- పెద్దపంజాణి : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన వినూత్న పద్ధతుల్లో విద్యను బోధించాలని జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు అవగాహన పరిచే విధంగా వినూత్న రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత ఆశయంతో చదివేందుకు, ఉపాధ్యాయులు బోధన సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 'కలర్స్ డే'

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీలక్ష్మీనరసింహ పాఠశాలలో మంగళవారం కలర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు తరగతి గదులను పసుపు, కుంకుమ, ఎరుపు రంగు పుష్పాలు, పండ్లతో రంగులు రంగులు పేపర్లతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాఠశాల కరస్పాండెంట్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులతో సజనాత్మకశక్తి వెలికితీయడానికి ఈ రకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, హెచ్ఎం మహేశ్వర్‌రాజు, ఇంచార్జ్ హంస వాహిణి, ఉపాధ్యాయులు నాగభూషణం, కల్పన, పధ్వి రాజు, అనిత, చందు ప్రియ, లోకేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మానవత్వంలో విద్య ఆవశ్యకత ఎంతో అవసరమని మండల సత్యసాయి సేవాసమితి కోఆర్డినేటర్ వాసుదేవ నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని విజ్ఞాన్ డిగ్రీకళాశాలలో మానవత్వం పెంపొందించు విద్య ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ నాయుడు మాట్లాడుతూ మండల స్థాయిలో ఉత్తమప్రతిభ కనబరిచిన వారిని ముగ్గురుని ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపుతామని తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో ముగ్గురును ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపుతామని, రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్న వారికి బంగారు పతకం బహుమతిగా అందిస్తామన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకటాచలం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మెడికల్ అసెస్‌మెంట్ క్యాంప్

ప్రజాశక్తి- నగరి : పట్టణ పరిధిలోని ఎస్‌జీఎన్ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగులకు మెడికల్ అసెస్‌మెంట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో దివ్యాంగ పిల్లలకు అవసరమైన వీల్‌చైర్, ట్రైసైకిల్, రొలేటర్, వినికిడి యంత్రాలకు సంబంధిత వివరాల సేకరణ క్యాంపు జరుగుతుందన్నారు. నగరి, నిండ్ర, విజయపురం మండాలకు చెందిన వారికి ఈ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్, మండల వెల్ఫేర్ అసిస్టెంట్లు ఉపకరణాలు అవసరమైన దివ్యాంగపిల్లలను భవిత కేంద్రంలో జరిగే క్యాంపుకు విచ్చేసేలా సహకరించాలని అన్నారు. క్యాంపుకు విచ్చేసే పిల్లలు ఆధార్ కార్డు, మెడికల్ సర్టిఫికేట్, రేషన్ కార్డు, రెండు ఫోటోలతో హాజరుకావాలన్నారు.

'నా భూమి.. నా దేశం' ర్యాలీ

ప్రజాశక్తి- నగరి: మండలంలోని ఎం.కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆజాదీకా అమత్ మహోత్సవంలో భాగంగా నా భూమి.. నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. నేలతల్లికి నమస్కారం.. వీరులకు వందనం స్థూపాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు గీతాకుమారి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిరత్నం, హిమావతి, గిరిజ, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను గౌరవించాలి

జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పారిశుధ్య కార్మికులను గౌరవించడం మన బాధ్యత అని జెడ్పిసిఓ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పారిశుధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిసిఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మన ఇంటిలోని వ్యర్థాలను తొలగించడంలో పారిశుద్ధ కార్మికులు ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నారని, వారిని సంవత్సరంలో ఒక్కసారైనా గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్, డిపిఓ లక్ష్మి, ఇన్చార్జి పిఓపిఆర్డి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ కష్ణమూర్తి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం నంజంపేట ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థి శ్రీకాంత్ రెడ్డి రూ.15వేలు విలువచేసే క్రీడా దుస్తులను పాఠశాలలోని పలువురు విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. విదేశాలలో ఉంటున్న శ్రీకాంత్ రెడ్డి తన స్నేహితుల ద్వారా క్రీడా దుస్తులను కొనుగోలు చేయించి విద్యార్థులకు పంపిణీ చేసినట్టు పాఠశాల సిబ్బంది తెలిపారు. పూర్వ విద్యార్థులు గోపి నాయక్, ముబారక్ శ్రీకాంత్ రెడ్డి తరపున దుస్తులను పంపిణీ చేసి విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని కోరారు.

'జగనన్న సురక్ష'తో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం:

ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమానికి అభివద్ధి కోసం అనేక కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందని అన్నింటిని ఉపయోగించుకుని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పి.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బంగారుపాళ్యం మండలం తిమ్మోజీపల్లి గ్రామ సచివాలయంలో ప్రయోగాత్మకంగా స్పెషల్ (ట్రైల్‌రన్) మెగా పైలెట్ క్యాంప్ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమారరాజా, స్టేట్ అబ్జర్వర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జనార్ధన్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ప్రభావతిదేవి, జిల్లా పంచాయతీ అధికారిని లక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 15 నుంచి క్షేత్రస్థాయిలో వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని అలా గుర్తించిన వారికి పరీక్షలు నిర్వహించే కార్యక్రమం కూడా వేగంగా జరుగుతోందన్నారు. ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్న వైద్యశిబిరాలకు సంబంధించి ఆయా ప్రాంతాల్లోని వైద్యసిబ్బంది శిబిరాలకు పంపి వారికి కావాల్సిన పరీక్షలు వివిధ ప్రత్యేక డాక్టర్ల వద్ద చికిత్స, మందులు ఇవ్వడంతో పాటు అవసరమైతే పై ఆసుపత్రులకు పంపి వారికి ఆరోగ్యపరంగా ఇటువంటి సమస్యలు లేకుండా తిరిగి ఇంటికి పంపే కార్యక్రమం ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రెండు బందాలుగా ఏర్పాటు చేయడం ఆశ, వాలంటీర్లు, ఏఎన్ఎంలు ఒక బందంగా మిగతావారు మరొక బందంగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లడం

కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ఓ ప్రభావతి దేవి

ఆయా గ్రామాలలో ప్రజలు హర్షిస్తున్నారని ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని అన్నారు. జడ్పీ సీఈఓ మాట్లాడుతూ ఇటువంటి గొప్ప కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందని ఈనెల 30నుంచి వైద్య శిబిరాలు ప్రారంభం కానున్నాయని ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన డాక్టర్లతో పాటు ప్రత్యేక వైద్యులు కూడా హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమం ద్వారా చికిత్సలు పొందిన వారికి వారి ఆరోగ్య పరిస్థితుల పట్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతర నిఘా ఉంటుందని అన్నారు. తుంబకుప్పం పరిధిలో 500 మందికి పైగా వ్యాధిగ్రస్తులు హజరుకాగా వారికి పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేశారు. ఈశిబిరంలో వివిధరకాల స్పెషలిస్ట్ డాక్టర్లు ఆరోగ్యసేవలు అందించారు. డాక్టర్ రవిరాజు, ఎంపిడిఓ హరినాథ్ రెడ్డి, మండల వైస్‌ప్రెసిడెంట్ శిరీష్ కుమార్‌రెడ్డి, డాక్టర్లు సందీప్, శిరీష, లోహిత్ పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

యువజన సర్వీసుల సీఈఓ మురళీ కృష్ణ

మాట్లాడుతున్న యువజన సర్వీసుల సీఈఓ మురళీకృష్ణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మన సంస్కృతి, సాంప్రదాయ కళలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని యువజన సర్వీసులశాఖ సీఈఓ డాక్టర్ వి.మురళి కష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జీవన్‌జ్యోతి, డీఈఓ విజయేంద్ర రావు, డిఆర్‌డిఏ పీడీ తులసితో కలసి చిత్తూరు జిల్లా యువజన సర్వేసులు శాఖ ఆధ్వర్యంలో యువ కళాకారులకు నిర్వహించిన సాంస్కతిక పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయ కళలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. జనవరి 12న వివేకానంద స్వామి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ యువజనోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణంలోని యువతలో దాగి ఉన్న సాంప్రదాయ సాంస్కతిక కళల ప్రతిభను వెలికితీసి ప్రయత్నంగా, వారికి తగిన గుర్తింపు తెచ్చే విధంగా జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సాంస్కతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో యువజనోత్సవ కార్యక్రమంలో విజేతలైన వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించే యువజనోత్సవాలలో కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. రాష్ట్రస్థాయిలో విజేతలైన వారు జాతీయ స్థాయిలో జనవరిలో నిర్వహించే యువజన ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనుటకు అర్హులన్నారు. అందులో భాగంగా రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ వారి ఆదేశాలు మేరకు ప్రతి జిల్లాలో యువతలో ఉన్న కళాలలను వెలికితీయడం కోసం యువజనోత్సవ కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో 15 నుండి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు పాల్గొన వచ్చునని తెలిపారు. కార్యక్రమంలో యువజన సర్వీసులశాఖ మేనేజర్ మోహన్, చక్రి నాయక్, సిబ్బంది యువ కళాకారులు పాల్గొన్నారు.

టిడిపి నేతల ర్యాలీ, నిరసనలు

మద్దతు తెలిపిన న్యాయవాదులు

గంగాధరనెల్లూరులో..

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: టిడిపి గత 15 రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు మంగళవారం చిత్తూరు న్యాయవాదులు మద్దతు పలికారు. టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించి చంద్రబాబు నాయుడు జైల్లో ఉంచి తెలుగుదేశం నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది ఎంతకాలం జరగదన్నారు. మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి జనార్ధన గౌడ్, సర్పంచ్ ప్రకాష్ నాయుడు, ఉప సర్పంచ్ లోకనాథం నాయుడు, వంశీ చౌదరి, గిరిబాబు, రమేష్, గురుస్వామి, రాధాకష్ణ నాయుడు, రమణ పాల్గొన్నారు.

కుప్పం: నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయం సమీపంలో 17వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం గోమాతకు పూజలు చేశారు. అక్రమంగా చంద్రబాబుపై కేసులు పెట్టి తీవ్రమానసిక శోభకు గురి చేస్తుందని, ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. బాబు నాయుడు, ఆర్.చంద్రశేఖర్, బెటప్ప నాయిడు, కన్నన్, మునిరాజు పాల్గొన్నారు

గంగాధర నెల్లూరు: నేతలను అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడాన్ని ఎవరు అడ్డుకోలేరని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్ అన్నారు. మంగళవారం గంగాధర నెల్లూరులో 15వ రోజు టిడిపి రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. మనోహర్ నాయుడు, భీమనేని చిట్టిబాబు నాయుడు, వెంకటేష్, శ్రీధర్ యాదవ్, దేవ సుందర పాల్గొన్నారు.

పలమనేరు: చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రూరల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బయప్పగారిపల్లి పంచాయతీ పరిధిలో మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు.కాలువపల్లి సమీపంలోని దొమ్మర పాపమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నాగరాజు రెడ్డి, జగదీష్ నాయుడు, గణేష్, స్వతంత్ర బాబు, వెంకట మునిరెడ్డి, హరి పాల్గొన్నారు.

పెద్దపంజాణి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావాలని మంగళవారం గ్రామదేవతలకు మండల అధ్యక్షుడు ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చలపతి, వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, మురహరరెడ్డి, భానుప్రతాప్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: కేవలం రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని, దీన్ని ఖండిస్తూ చిత్తూరు తెలుగునాడు విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు ప్రభు తేజ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరులో రాస్తారోకో చేపట్టారు. వీరికి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్, మాజీ మేయర్ కటారి హేమలత,కాజూర్ బాలాజీ, రాజేష్, దుర్గా చౌదరి మద్దతు తెలిపారు.

వెదురుకుప్పం: జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ దాష్టీకాన్ని వ్యతిరేకిస్తూ రిలే నిరాహారదీక్షల్లో 14వ రోజు గంగాధర నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో దీక్ష శిబిరంలో మోహన్ మురళి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

పలమనేరులో..

చిత్తూరులో..

క్రైం న్యూస్

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు:

విజయ కుమార్ (ఫైల్)

మండలంలోని ఇరగమరెడ్డి కండ్రిగ దళితవాడకు చెందిన విజయకుమార్ (32) సోమవారం సాయంత్రం విద్యుదాఘాతానికి గురైనాడు. దీంతో అతన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. అక్కడి డాక్టర్లు గాయపడిన విజయ కుమార్ పరీక్షించాక పరిస్థితి సీరియస్‌గా ఉందని తిరుపతి రుయా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడి నుంచి అతన్ని రుయా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మతి చెందారు. మృతునికి భార్య, నాలుగు నెలల పాప ఉన్నారు. విజయకుమార్ మరణంతో ఇరగమరెడ్డి కండ్రిగ దళితవాడలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనంతరం విజయకుమార్ మతదేహానికి పోస్టుమార్టం చేసి బుధవారం వారి కుటుంబ సభ్యులకు స్వాధీనం చేయనున్నట్లు గంగాధర నెల్లూరు పోలీసులు తెలిపారు.

ఇద్దరు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి- పలమనేరు : పరారీలో ఉండి గంజాయి అక్రమ వ్యాపారం చేస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు ఒక బాలుడి అరెస్టు చేసి కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో పలమనేరు టౌన్, కిట్టన్న మిషన్ సమీపంలో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడిలో కేజీ అక్రమం గంజాయి కలిగిన ఇద్దరు వ్యక్తులు, ఒక బాలుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారిలో పలమనేరు పట్టణం అయ్యాకన్ను వీధికి చెందిన ఎస్ఎస్ జాఫర్, ఎస్.జగన్‌లు ఉన్నారని, ఇంకా ఒకరు పరారీలో ఉన్నారని, అతన్ని తర్వరలోనే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సదరు ముద్దాయిలను పట్టుకున్న పలమనేరు అర్బన్ పోలీస్‌స్టేషన్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

మంత్రి పర్యటన జయప్రదం చేయండి

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు మండలంలో రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేపట్టబోవు మండల పర్యటన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పికేఎం మూడ చైర్మన్ నల్లబాల వెంకట్‌రెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో మంత్రి పర్యటన గురువారం నిర్వహిస్తారని తెలిపారు. మండల పరిధిలో నూతన సచివాలయాలు, ఆర్బికే కేంద్రాలు, ఆర్వో ప్లాంటులను ప్రారంభిస్తారని చెప్పారు. మండలంలోని సింగిరిగుంట గ్రామం నుండి మంత్రి పర్యటన ప్రారంభమై ఇటుక నెల్లూరు గ్రామంలో ముగుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జడ్పిటిసి జ్ఞానప్రసన్న చంద్రారెడ్డి యాదవ్, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి చంద్రహాస్, జింక వెంకటాచలపతి, అమర్నాథ్ రెడ్డి, కొత్తపల్లి చెంగారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కుప్పం డిగ్రీ కళాశాల
విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి- కుప్పం:

తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల ప్రకారం కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసి, విశ్వవిద్యాలయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కళాశాల చైర్‌పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కళాశాలలో బీకాం సీఏ నందు కె.ఆర్ పూజ 9.45 పాయింట్లు, సాయి లిఖిత్ 9.2 పాయింట్లు, బీఎస్సీ (ఎంపీసీ)లో వి.కావ్య 9.63 పాయింట్లు, ఎస్ ప్రభాకర్ 8.95 పాయింట్లు, బీఎస్సీ (ఎంఎస్‌సి)లో ఐ.వాహీన 8.82 పాయింట్లు, ఎం.రూప 8.73 పాయింట్లు, బీఎస్సీ (బిజెడ్‌సి)లో ఎం.దీప 8.8 పాయింట్లు, యశ్వంతి 8.6 పాయింట్లు, బిబిఏలో లావణ్య 8.0 పాయింట్లు, జీవ 7.93 పాయింట్లు సాధించి, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ నందు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

'పాఠశాలను హరిత వనాలుగా మార్చాలి'

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర బైరెడ్డిపల్లి మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులతో కలిసి మంగళవారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలను హరిత వనాలుగా మార్చాలని కోరారు. ఉపాధ్యాయులందరూ తలుచుకుంటే తమ పాఠశాల ప్రాంతాలను పచ్చదనంతో నింపవచ్చని సూచించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, మునెప్ప మొదిలి, ప్రతాప్, రామచంద్ర, యువరాజు, రమేష్ పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల పెంపుకు శిక్షణాతరగతులు

ఎంఈఓ శ్రీరాములు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల విద్యాసామర్థ్యాలు, ప్రమాణాలను పెంపొందించి అందరు విద్యార్థులు ఏ గ్రేడ్ లో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం కోసం ప్రతినెలా సిఆర్‌సి సమావేశాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నట్లు ఎంఈఓ శ్రీరాములు తెలిపారు. మంగళవారం సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సిఆర్సి సమావేశాలకు ఎంఈఓ హాజరై తనిఖీ నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలను అందజేశారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలో ఈనెల 27వ తేదీ బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖ అధికారులు మూడు నెలల ప్రోగ్రెస్ రిపోర్ట్‌తో తప్పనిసరిగా రావాలని తెలిపారు. అదేవిధంగా 18 గ్రామ పంచాయతీలోని ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. ఈసమావేశం ఉదయం 10.30 గంటలకు స్థానిక శ్రీ శక్తి భవన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఆవులపల్లె పంచాయతీ కలమందలవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆదివారం సాయంత్రం జరిగిన పేలుళ్ల సంఘటన ప్రదేశాన్ని మంగళవారం ఎంపీడీవో నాగరాజు, ఎంఈఓ శివరత్నమ్మ ఇరువురు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలు పనివేళలు ముగిసిన తర్వాత పాఠశాలల ఆవరణంలోకి ఇతరులు ఎవరూ ప్రవేశించకుండా పాఠశాల సిబ్బంది స్థానిక సర్పంచ్, వాలంటీర్లు సమన్వయంతో పనిచేస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో తనిఖీ నిర్వహించి ఎవరూ పాఠశాలల ఆవరణంలో రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మణికుమార్, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో పేలుడు జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE : CHITTOOR
I.P. NO. 60 / 2022
S. Shataj .... Petitioner
Vs
Yashoda & 2 others .....Respondents
NOTICE TO RESPONDENTS 1 & 2
Respondant : 1. యశోద, D/o వెంకటసుబ్బయ్య, వయస్సు సుమారు 50 సం॥రాలు, చిన్నకమ్మపల్లి, H/o తిమ్మాపురం, కె.వి.పల్లి మండలం,
2. షబ్బీర్, S/o మహబుబ్‌సాహెబ్, వయస్సు 37 సం॥రాలు D.No. 1-1312, Shamiyana Suppliers, Gurramkonda Road, Kalakada.
పిటిషనరు దాఖలు చేసిన పై కేసునందు మీకు ఏదైన ఆక్షేపణలున్న 11-10-2023వ తేదిన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారితో మనవి చేసుకొని అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్ దాఖలు చేయించుకొనవలెను అని తెలియజేయడైనది. అట్లు మీరు రానంతట మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.
బై ఆర్డరు
P. CHAND BASHA, M.A., B.L.,
ADVOCATE & NOTARY,
D.No. 5/68, Palalavari Street,
Piler, Chittoor Dist, (A.P) - 517214
Cell : 9390866479

IN THE COURT OF ADDL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
I.P.NO. 28 OF 2022
BETWEEN:
V. Ramesh Babu ...... Petitioner
And
A. Janaki & 25 others .....Respondents
NOTICE TO THE RESPONDENTS No.4, 25 & 26
To
1) Balaji, S/o Ramachandraiah, R/at Kurapalli Village, GVK Vooru Post, Bangarupalyem Mandal, Chittoor District.
2). Prakash, S/o Subramanyam, Naidu Colony, Opp. Police Station, Bangarupalyem Town & Mandal, Chittoor District.
3). G. Lavanya, W/o G. Ranachandra, Lingayath Street, Newpet, Palamaner Town & Mandal, Chittoor District.
Sir,
Please take notice that the above named petitioner filed the above case against you and others, to declare him as an insolvent and the above case is posted to 12-10-2023 for your appearance. Please be present on the said date before the said court either in person or through an advocate and to raise objections if any, failing with the matter will be decided as exparte in your absence.
P. BRAMHAIAH,
Advocate, Chittoor.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : TIRUPATI
I.A.No: 468/2021
O.S.No: 587/2021
P. Pramela ...Petitioner
Vs
P.Joshna Devi and three others ...Respondents
Notice to Respondent No: 4:
R4) N.Babu, S/o late N.Krishnama Naidu, Gobillamitta Village, Penumur Mandal, Chittoor District.
Please take Notice that the plaintiff filed the above suit for partition and along with the suit she filed I.A.No: 468 of 2021 for appointment of Guardian for R3 by R1 and it stands posted to **17/10/2023** for your appearance and fails to appear on the said date at 10-30 am., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : TIRUPATI
I.A.No: 459/2021
O.S.No: 587/2021
P. Pramela ...Petitioner
Vs
P.Joshna Devi and three others ...Respondents
Notice to Respondent No: 4:
R4) N.Babu, S/o late N.Krishnama Naidu, Gobillamitta Village, Penumur Mandal, Chittoor District.
Please take Notice that the petitioner filed the above suit for partition and along with the suit she filed I.A.No: 459/2021 seeking temporary injunction and it stands posted to **17/10/2023** for your appearance and fails to appear on the said date at 10-30 am., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : TIRUPATI
O.S.No: 587/2021
P. Pramela ...Plaintiff
Vs
P.Joshna Devi and three others ...Defendants
SUIT SUMMONS TO THE DEFENDANT NO.4
D4) N.Babu, S/o late N.Krishnama Naidu, Gobillamitta Village, Penumur Mandal, Chittoor District.
Please take Notice that the suit filed for partition of properties mentioned in the plaint is stands posted to **17/10/2023** for your appearance and fails to appear on the said date at 10-30 am., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati